# బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్స్ / ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ల / అసోసియేషన్ల జాయింట్ ఫోరం

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్

**సర్క్యులర్ తేది 20-2-2009**

కామ్రేడ్స్,

12-2-2009న న్యూఢిల్లీలో జరిగిన బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్స్/ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ల/ అసోసియేషన్ల జాతీయస్థాయి జాయింట్ ఫోరం సమావేశం బిఎస్ఎన్ఎల్‌లో ఐటిఎస్ అధికారుల విలీనం సమస్యపై చర్చించింది. 3 లక్షల మంది నాన్ ఎగ్జిక్యూటివ్, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు బిఎస్ఎన్ఎల్‌లో విలీనం అయి చాలాకాలం అయినప్పటికి జిల్లా/సర్కిల్/కార్పొరేట్ హెడ్ క్వార్టర్స్ స్థాయిలో బిఎస్ఎన్ఎల్‌కు మేనేజర్లుగా ఉన్న 1500 మంది ఐటిఎస్ అధికారులు బిఎస్ఎన్ఎల్‌లో విలీనం అయ్యే ప్రక్రియ పూర్తి కాలేదు. ఈ ద్వంద్వ విధానం బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ఆటంకంగా వున్నది. సంస్థకి మేనేజర్లుగా ఉన్నవారు సంస్థలో విలీనం కాకుండా డెప్యుటేషన్ పై పని చేయటం వలన సంస్థ అభివృద్ధికి పూర్తి బాధ్యత తీసుకొని పనిచేయగలిగే పరిస్థితి ఉండదు. కాబట్టి బిఎస్ఎన్ఎల్‌లో ఐటిఎస్ అధికారుల విలీనం వెంటనే జరగాలని జాయింట్ ఫోరం డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ అమలు కోసం పోరాట కార్యక్రమానికి బిఎస్ఎన్ఎల్ సిఎండికి నోటీసు ఇచ్చింది.

ఐటిఎస్ అధికారులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించి వారిని బిఎస్ఎన్ఎల్‌లో వెంటనే విలీనం చేయాలని ఈ నోటీసులో జాయింట్ ఫోరం డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌ను నెరవేర్చి బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి, మార్కెట్లో బిఎస్ఎన్ఎల్ వాటా పెరిగేందుకు, బిఎస్ఎన్ఎల్ ఆదాయం మరియు లాభం పెరిగేందుకు తోడ్పడాలని కోరింది. ఈ డిమాండ్ పరిష్కారం కోసం ఈ క్రింది పోరాట కార్యక్రమాలు అమలు చేయాలని జాయింట్ ఫోరం నిర్ణయించినట్లు ఈ నోటీసు ద్వారా సిఎండికి తెలియజేసింది.

**పోరాట కార్యక్రమం**

| | | |
|---|---|---|
| 1. | 'బ్లాక్ డే' - బ్లాక్ బాడ్జీలు ధరించి, ప్రదర్శనలు నిర్వహించటం | 24-2-2009 |
| 2. | ఒకరోజు ధర్నా | 17-3-2009 |
| 3. | ఒకరోజు సమ్మె | 25-3-2009 |

అవసరమైతే నిరవధిక సమ్మె కూడా చేయాలని జాయింట్ ఫోరం నిర్ణయించింది.

ఈ కార్యక్రమంలో మొదటిదిగా 24-2-2009న 'బ్లాక్ డే'ని పైన తెలియజేసిన విధంగా జయప్రదంగా నిర్వహించాలని, 17-3-2009న ధర్నాలకు, 25-3-2009న సమ్మెకు సంసిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో

**జె. సంపత్‌రావు**
సర్కిల్ సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్ఇయు

**పి. పద్మనాభరావు**
సర్కిల్ సెక్రటరీ, ఎస్ఎన్ఇఎ (ఐ)

**జె. సాయిబాబా**
సర్కిల్ సెక్రటరీ, ఎఐబిఎస్ఎన్ఎల్ఇఎ

**ప్రేమ్‌నాథ్**
సర్కిల్ సెక్రటరీ, బిటిఇయు (బిఎస్ఎన్ఎల్)

**టి. యాదయ్య**
సర్కిల్ సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్ఎంఎస్